క్లుప్తంగా

నేడు విస్తృతస్థాయి సమావేశాలు

ఓబులవారిపల్లె/పుల్లంపేట : వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు నాయకులు, కార్యకర్తలకు సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలపై అవగాహన కల్పించడంలో భాగంగా సోమవారం ఉదయం ఓబులవారిపల్లెలో, మధ్యాహ్నం పుల్లంపేట మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్టు ఓబులవారిపల్లె మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డిలు వేర్వేరు ప్రకటనలలో తెలిపారు. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంపై జరిగే అవగాహన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొననున్నట్టు వారు చెప్పారు. ఓబులవారిపల్లె, పుల్లంపేట మండలాల పరిధిలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనాలని కోరారు.

రోగులకు కంటి ఆపరేషన్లు

రాయచోటి జగదాంబసెంటర్ : రాయచోటి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో 20 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించినట్లు లయన్ కంటి ఆస్పత్రి చైర్మన్ వైవీ స్వరూప గుప్తా తెలిపారు. ఆదివారం రాయచోటి రూరల్ పరిధిలోని చెన్నముక్కపల్లె వద్ద ఉన్న కంటి ఆస్పత్రిలో 45 మందిని పరీక్షించి 20 మందికి ఆపరేషన్ చేశారు. గత వారం ఆపరేషన్ చేసిన 50 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు, మందులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరి అన్వర్ బాషా, చెన్నముక్కపల్లె మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసుల రెడ్డి, కంటి వైద్యురాలు డాక్టర్ భార్గవి, మహాలక్ష్మి, ఆప్తలమిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఆరా

సంబేపల్లె : మండల పరిధిలోని గుట్టపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ చిదంబరం రెడ్డి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామంలోని గుడియవాండ్లపల్లెకు చెందిన పాపయ్య అనారోగ్యం బాధపడుతుండటంతో అతడిని పరామర్శించిన చిదంబరంరెడ్డి స్పందించి ఎంఎస్ఆర్ ఆసుపత్రి వైద్యుడు కిషోర్‌కుమార్‌రెడ్డితో చర్చించి పాపయ్యను అక్కడ ఉచిత వైద్యం అందించాలని కోరారు. అనంతరం ఆర్థిక సాహాయం చేసినట్లు తెలిపారు.

నియామకం

నందలూరు : రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ జిల్లా ప్రచార కార్యదర్శిగా నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీలోని కుమ్మరపల్లి గ్రామానికి చెందిన గుండు మల్లికార్జునరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి జిల్లాలోని రెడ్ల ఐక్యత, అభివృద్ధి కోసం అన్ని విధాలా చేయూతనిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి కృషి చేసిన అధ్యక్షులు ఎర్రపురెడ్డి సురేంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్‌ఓ ప్లాంట్ పునరుద్ధరణ

రాయచోటి టౌన్ : రాయచోటి పట్టణ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్‌లో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వాటర్ ప్లాంట్‌ను పునరుద్ధరణ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి తహసీల్దార్ నరసింహకుమార్ ఆదివారం తన సిబ్బందితో కలసి రాయచోటి పట్టణంలోని కస్బా గొల్లపల్లెలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో తాగునీటి సమస్య ఉందని తెలుసుకొని పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మరుగున పడ్డ ఆర్‌ఓ ప్లాంట్‌ను రిపేర్ చేసి అక్కడ ఉన్న సంపును, బాత్రూంలను శుభ్రం చేయించి నీటి సరఫరా చేయించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు తైక్వాండో దోహదం

రాజంపేట టౌన్ : తైక్వాండో ఆత్మరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని తైక్వాండో అకాడమీ మాస్టర్ పిచ్చయ్య తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఆదివారం తైక్వాండో క్రీడాకారులకు బెల్ట్ ఉత్తీర్ణత పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా పిచ్చయ్య మాట్లాడుతూ తైక్వాండో ఆత్మరక్షణకు ఉపయోగపడటమే కాక శరీర దృఢత్వం, మానసికోల్లాసానికి దోహదపడుతుందని తెలిపారు. ఇదిలావుంటే బ్లూబెల్ట్‌కు గౌతమ్, సాహితి, వెంకట్‌దీపేష్‌లు ఉత్తీర్ణులయ్యారు. అలాగే గ్రీన్ బెల్టుకు రితీష్ రెడ్డి, ఎల్లో బెల్ట్‌కు సుహాస్, దీక్షిత, లక్ష్మి, కీర్తిక, దర్శన్ నాయక్, డిపాలి ఉత్తీర్ణులయ్యారు. కాగా ఈ పోటీలు తైక్వాండ్ ఇన్‌స్ట్రక్టర్ జాహిద్ అలీ, మనోజ్‌కుమార్‌నాయుడు పర్యవేక్షణలో జరిగాయి.

కూటమి మోసాలను ప్రతి గడపకు వివరిద్దాం

- ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం
- ప్రభుత్వ వైఫల్యాలను తెలియజెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో
- రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో సమీక్షా సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు


చిన్నమండెం: మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి


సంబేపల్లె: క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చిన్నమండెం/సంబేపల్లె : రాష్ట్ర ప్రజలను వంచించేలా కూటమి పాలన సాగుతోందని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం చిన్నమండెం, సంబేపల్లె మండలాల్లో వేర్వేరుగా జరిగిన బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో అవగాహన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, హిందూపురం వైఎస్ఆర్‌సీపీ పరిశీలకులు రమేష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి, చిన్నమండెం మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సంబేపల్లె మండల కన్వీనర్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, చిన్నమండెం వైస్ ఎంపీపీ ఏజాజ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముసల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రంగారెడ్డి, పడమటికోన బాబురెడ్డి, నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను సీఎం చంద్రబాబు నయవంచన చేస్తున్నారన్నారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, బీసీలకు 50 ఏళ్లకు పింఛన్, జాబ్ క్యాలెండర్, మహిళలకు ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ఇలా అన్ని వర్గాల ప్రజలకు హామీలు గుప్పించి ఏ ఒక్కటి నేరవేర్చకపోగా ఇప్పుడు అన్ని చేసేశామని ప్రజలను నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' పేరిట ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. కూటమి ప్రభుత్వ 14 నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టం, మోసాలపై గ్రామగ్రామానికి తీసుకెళ్లాలని, అలానే ఆ గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు. గతంలో జగన్ హయాంలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, గత జగన్ పాలనకు, నేటి కూటమి పాలనకు గల వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. తమ హయాంలో అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామని, రహదారుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.

కార్యకర్తల కష్టాలలో తోడుగా ఉంటా..

కార్యకర్తలకు, నాయకులకు కష్ట నష్టాలలో తోడుగా నిలుస్తామని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తనను ఆదరిస్తున్న కార్యకర్తలు, నాయకుల మేలుకు జీవితాంతం రుణపడి ఉంటానని, ఏ గ్రామంలోనైనా మన పార్టీ వారు ఇబ్బందిపెడితే మనందరం ఏకమవుదామన్నారు. నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో పార్టీని బలోపేతం చేసుకుని ఒకరికొకరం తోడుగా ఉందామన్నారు. ప్రతిచోటా వైఎస్ఆర్‌సీపీ జెండా రెపరెపలాడేలా పనిచేద్దామన్నారు.

విజయవంతం చేద్దాం – దేవనాథరెడ్డి

వైఎస్సార్‌సీపీ అధిష్టానం పిలుపునిచ్చే ఏ కార్యక్రమమైనా విజయవంతం చేయడానికి మనమందరం సిద్ధంగా ఉండాలని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న హామీల వంచనపై ప్రతి కార్యకర్త సమష్టి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేద్దామని చెప్పారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేసి చిన్నమండెం మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుదామన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టును ఖండించిన నేతలు

రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అరెస్టు అక్రమమంటూ నేతలు తీవ్రంగా ఖండించారు. ఎటువంటి ఆధారాలు లేకున్నా లిక్కర్ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్టు చేశారన్నారు. కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు ఈ అరెస్టు నిదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు రాజారెడ్డి, శివారెడ్డి, చందు, గఫూర్, ఎంపీటీసీ శ్యామ్, సర్పంచ్ లక్ష్మీరెడ్డి, చంద్రారెడ్డి, మాజీ డైరెక్టర్ రమణ, దేవేంద్రరెడ్డి, శ్రీరాములు, మాజీ సర్పంచ్ అమ్మాజీ, అన్వర్, రమణారెడ్డి, రామమోహన్, షఫీ, మాజీ ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సాయిపీర్, మహబూబ్‌బాషా, రామాంజులురెడ్డి, ఎంపీటీసీ స్వామి, రామమూర్తి, విశ్వనాథరెడ్డి, గురుమూర్తి, విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీ రమణ, కృష్ణారెడ్డి, జయశంకర్‌రెడ్డి, మల్లికార్జున, సర్పంచ్ నజీర్ అహమ్మద్, జహీర్, యాహియాఖాన్, బర్హాన్‌ఖాన్, సిబకతుల్లా, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు చుక్కా అంజనప్ప, అంజి, నాగేశారెడ్డి, సర్పంచ్ జగన్నాథరెడ్డి, రామచంద్రారెడ్డి, తిరుపతినాయుడు, నరేష్‌నాయుడు, ఎంపీటీసీ రెడ్డప్ప, సర్పంచ్ సుధాకర్, నర్సరీ రమణ, యూత్ లీడర్ జగదీశ్వర్‌రెడ్డి, సీతాపతిరెడ్డి, సర్పంచ్ అఫ్రోజ్, ఎంపీటీసీ వెంకటప్పనాయుడు, సర్పంచ్ లోకేశ్వరరెడ్డి, చంద్రపాల్‌రెడ్డి, జేసీబీ శేఖర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె మండలంలో జరిగిన సమావేశంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఉపేంద్రా రెడ్డి, చిదంబరం రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, రమేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, నాయకులు ఆవుల వేణుగోపాల్ రెడ్డి, సేన్ వెంకట్రామిరెడ్డి, వీవీ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, ఎంపీటీసీ భద్రయ్య మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సకాలంలో గుర్తిస్తే క్యాన్సర్ నయం

రాయచోటి జగదాంబసెంటర్ : క్యాన్సర్‌ను సకాలంలో గుర్తిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యాన్సర్‌ను నయం చేయవచ్చునని ప్రముఖ క్యాన్సర్ వైద్యులు డాక్టర్ వంశీ విహారి తెలిపారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాలలో రాయచోటి రోటరీ క్లబ్, కడప మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్యాన్సర్ ఏ స్టేజీలో ఉన్నా ఆధునిక టెక్నాలజీతో మెరుగైన వైద్యసేవలు అందించి క్యాన్సర్‌ను నయం చేయవచ్చన్నారు. అనంతరం రోటరీ క్లబ్ చైర్మన్ వైవీఎస్ ప్రకాష్, క్లబ్ సభ్యులు మనోజ్‌కుమార్, కృష్ణదేవరాయలు, జోషి, సురేష్‌కుమార్, కేవీఎస్ నాయుడులు వైద్యులను ఘనంగా సన్మానించారు.

బేపారీ బషీర్‌ఖాన్‌కు నివాళి


నివాళి అర్పిస్తున్న గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి టౌన్ : రాయచోటి వైఎస్సార్ సీపీ నాయకుడు బేపారీ బషీర్ ఖాన్ మృతికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి నివాళి అర్పించారు. ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించారు. బషీర్ ఖాన్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన కుమారుడు బేపారీ మహమ్మద్ ఖాన్, ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతికి తెలియజేశారు. ఆయన వెంట రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, కొలిమి చాన్‌బాషా, జాకీర్ బాషా, రియాజ్, అన్నా సలీం, రియాజుర్ రహిమాన్, కొత్తపల్లె ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

దానధర్మాలలో బషీర్ ఖాన్ చిరస్మరణీయుడు..

బేపారీ బషీర్ ఖాన్ దానధర్మాలలో, సామాజిక సేవలు చేయడంలో చిరస్మరణీయుడని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం ఆయన భౌతికఖాయాన్ని సందర్శించి నివాళి అర్పించి, తన ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చారు. ఆయన కుటుంబ సభ్యులకు తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని తెలియజేశారు.

చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు గాలికి

చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు చేసిన 143 హామీలు గాలిలో కలిశాయని మాజీ ఎమ్మెల్యే, హిందూపురం పరిశీలకులు రమేష్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలలో చెప్పిన ఏ హామీని ఏడాది దాటినా అమలు చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో బాండ్లు కూడా కూటమి నేతలు అందించి ప్రజలను మభ్యపెట్టారన్నారు. చంద్రబాబు కంటే పెద్ద అవినీతిపరుడు ఎవరూ లేరన్నారు. ఏడాది కాలంలోనే రూ.1.75 లక్షల కోట్లు అప్పులు చంద్రబాబు చేశారని, వాటిని ఏం చేశారో ప్రజలకు తెలపాలన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేసేవరకు పోరాడుతామన్నారు.

కూటమి అక్రమాలను ప్రజలకు తెలియజేయాలి

కూటమి పార్టీల నాయకులు పాల్పడుతున్న అక్రమాలను ప్రజలకు తెలియజేయాలని జెడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ ఆశచూపి చంద్రబాబు ప్రజలను మోసగించారన్నారు. కరెంట్ బిల్లులను ఇప్పుడు పెంచి ప్రజల నెత్తిన భారం మోపుతున్నారన్నారు. రేషన్‌బండ్లను తొలగించడంతో రేషన్ కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ప్రభుత్వానికి పట్టడంలేదని తప్పుబట్టారు. ఈ పాలనలో పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న బీమ కట్టినట్టు కూడా లేకపోవడం దౌర్భాగ్యమన్నారు.

అబ్దుల్ సుబాన్ సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం

ఒంటిమిట్ట : జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్టు చైర్మన్ అబ్దుల్ సుబాన్ లాంటి దాతలు ఊరికి ఒకరు ఉంటే ఆకలి కేకలు, అనారోగ్యం, కష్టాలు పేదల గడప దాటి వారి ఇళ్లలోకి వెళ్లవని, ఆయన సామాజిక సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిదాయకమని ఏక్తా యాంటీ కరప్షన్ సంస్థ జాతీయ మీడియా అధ్యక్షులు డాక్టర్ సర్ఫరాజ్ జలాలి అన్నారు. జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్టు చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఖ్వారీ అబ్దుల్ సుబాన్ ఆధ్వర్యంలో ఆదివారం ఒంటిమిట్ట మండల పరిధిలోని మలకాటపల్లి సమీపంలోని మదరసా జామియా నూరుల్లా ఇస్లాం ఆవరణలో ఏక్తా యాంటీ కరప్షన్ సంస్థ సమావేశం నిర్వహించి పేదలకు, వ్యాధి గ్రస్తులు, దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ. 500లు చొప్పున నెలవారీ పెన్షన్‌లు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్ఫరాజ్ మాట్లాడుతూ పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పింఛన్లు పంపిణీ చేస్తుందన్నారు. అయితే అర్హులకు కొన్ని సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు లాంటివి పొందడంలో ఆలస్యం అయితే వారికి సకాలంలో పింఛన్లు రావని తెలిపారు. ఉదారవాది అయిన అబ్దుల్ సుభాన్ అలాంటి వారిని గుర్తించి తన సొంత డబ్బులు ఒక్కొక్కరికి రూ. 500లు చొప్పున ఇవ్వడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఏక్తా యాంటీ కరప్షన్ స్వచ్ఛంద సంస్థ జాతీయ చీఫ్ జనరల్ సెక్రటరీ కె.అబ్దుల్ రెహ్మాన్, తమిళనాడు ఇన్‌చార్జ్ షేక్ మహబూబ్ బాషా, తెలంగాణ ఇన్‌చార్జ్ షేక్ ఇమాముద్దీన్, స్టేట్ యూత్ ప్రెసిడెంటు షేక్ మస్తాన్, ఒంటిమిట్ట పరిసర ప్రాంతాల ప్రజలు, ఇమామ్‌లు, మౌజన్లు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదుర్కోలేకే రాజకీయ కుట్ర


మాట్లాడుతున్న మండల కన్వీనర్ ముస్తాక్


మాట్లాడుతున్న తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి

ఓబులవారిపల్లె : రాజకీయ కుట్రలో భాగంగానే రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డిని అరెస్టు చేశారని రాయలసీమ జోనల్ బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంగంపేట ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. లిక్కర్ స్కాం అంటున్న కూటమి ప్రభుత్వం విచారణలో ఎటువంటి ఆధారాలు సేకరించకుండానే ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై కాపు సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శివమల రామచంద్రారెడ్డి, లక్ష్మీదేవి, చంటి రామచంద్రారెడ్డి, గిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయమంటే అరెస్టులా?

పుల్లంపేట : రాజకీయంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఎదుర్కోలేక కక్ష సాధింపులకు పాల్పడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, ఎం.శంకర్ రెడ్డి, విజయకుమార్ రెడ్డి, రామనాథంలు ఆరోపించారు. వారు మాట్లాడుతూ రాజకీయంగా పెద్దిరెడ్డి కుటుంబాన్ని కూటమి సర్కార్ ఎదుర్కొనలేక ఇలాంటి కుటిల రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. లిక్కర్ స్కామ్‌లో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఎటువంటి సంబంధం లేకపోయినప్పటికీ కక్ష సాధింపు రాజకీయాలలో భాగంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

వైఎస్ జగన్ సన్నిహితులపై తప్పుడు కేసులు

గాలివీడు : రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ నాయకులపై రాజకీయంగా ఎదుర్కోలేక కేవలం కక్షసాధింపు ధోరణితో తప్పుడు కేసులు బనాయించి కూటమి ప్రభుత్వం అరెస్టుల పర్వం కొనసాగిస్తున్నదని, ఇది ప్రజాక్షేత్రంలో మంచిపద్ధతి కాదని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్టుపై మండల వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఆదివారం రాష్ట్ర మాజీ డీటీపీ జల్లా సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషణ్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ యదుభూషణ్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఖాదర్ మొహిద్దీన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డిపై తప్పులు కేసులు బనాయించి అరెస్టు చేయడం, కేవలం పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక, వారి ప్రాబల్యాన్ని, పార్టీ బలాన్ని తగ్గించే కుట్రేనన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పైన దృష్టి పెట్టకుండా కేవలం వైఎస్సార్‌సీపీ నాయకులను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులపైనే దృష్టి పెట్టిందన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ఒక్కొక్కరిని జైలుకు పంపిస్తే వారిని ప్రశ్నించేవారు ఉండరని కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. న్యాయస్థానలపై పూర్తి విశ్వాసం ఉందని మిథున్‌రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదు


మాట్లాడుతున్న గాలివీటి కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

వీరబల్లి : రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు అన్యాయమని మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ మణిరాజులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండల కేంద్రంలో విజయభాస్కర్ రెడ్డి నివాసంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో దుర్మార్గ పాలన కొనసాగుతోందన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సన్నిహితంగా ఉన్నవారిని రెడ్‌బుక్ రాజ్యాంగ పాలకులు వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మచ్చలేని పెద్దిరెడ్డి కుటుంబాన్ని సీఎం చంద్రబాబు రాజకీయంగా ఎదుర్కోలేక ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. గత ఎన్నికల్లో పెద్దిరెడ్డి కుటుంబంలో ముగ్గురు వ్యక్తులు గెలవడంతో ఓర్వలేక కడుపు మంటతో దెబ్బతీయాలనే దురుద్దేశంతో అరెస్టుకు పాల్పడ్డారని తప్పుబట్టారు. కక్ష సాధింపు చర్యలు మానుకోకుంటే రాబోవు కాలంలో మూల్యం కచ్చితంగా చెల్లిస్తారనేది మర్చిపోవద్దని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని ఏమి చేయలేరన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజలకు చెప్పిన హామీలను నెరవేరుస్తూ పరిపాలన సాగించాలని వారు సూచించారు. కార్యక్రమంలో నాగభూషణం, శ్రీరాములు రెడ్డి, నరేష్ స్వామి, సత్యనారాయణ రెడ్డి, వీరనాగిరెడ్డి, వివేకానంద రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణం


రాజంపేట రూరల్: ప్రత్యేక ఆసనంపై కొలువు దీరిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి


రాయచోటి టౌన్: ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న సుబ్రహ్మణ్య స్వామి

రాజంపేట రూరల్ : శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. మండల పరిధిలోని ఊటుకూరులోని కామాక్షి సమేత నాగలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం ఆడికృత్తికను పురస్కరించుకొని నిర్వహించిన ఈ కల్యాణం భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక ఆసనం మీద శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి ఉత్సవ విగ్రహములను కొలువుదీర్చారు. అనంతరం కల్యాణ విగ్రహములను అతి సుందరంగా అలంకరించారు. వధూవరులుగా తీర్చదిద్దిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను శోభాయమానంగా వెలుగొందారు. ఆలయ ప్రధాన అర్చకులు చొటుకూరి ఫణిభూషణరావు ఆధ్వర్యంలో వేద పండితులు శాస్త్రోక్తంగా వేద మంత్రాలను వల్లి వేస్తూ కల్యాణంను నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో కల్యాణంను తిలకించి పులకరించిపోయారు.

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో వెలసిన పరివార దేవుడు శ్రీ సుబ్రహ్మణ్యం స్వామికి అడకృత్రిక పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఈవో డివి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు మల్లిఖార్జున స్వామి స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం పట్టువస్త్రాలు, రంగు రంగుల పూలు, వెండి, బంగారు ఆభరణాలతో అందంగా అలంకరించి భక్తుల దర్శన ఏర్పాటు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

రాజంపేట టౌన్ : పట్టణంలోని ఈడిగపాలెంలో వెలసిన వరసిద్ధి వినాయక స్వామి, సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆడికృత్తికను పురస్కరించుకొని ఒకేవేదికపై సిద్ధిబుద్ధి సమేత మహాగణపతి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా సాగింది. తొలుత కల్యాణ ఉత్సవ మూర్తులను ప్రత్యేక పుష్పాలతో, పట్టువస్త్రాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేక వేదికపై కొలువుదీర్చారు. అనంతరం వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలతో స్వామివారి కల్యాణ క్రతువును వైభవంగా నిర్వహించారు.


రాజంపేట టౌన్: సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం

- రెడ్‌బుక్ పాలనను ఖండించిన నాయకులు
- ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని హితవు
- కేసులకు భయపడబోమని తేల్చిచెప్పిన వైఎస్సార్‌సీపీ నాయకులు


నందలూరు: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఒంటిమిట్ట: మాట్లాడుతున్న ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి

సుండుపల్లె : రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని మద్యం కుంభకోణం కేసులో అరెస్టు అక్రమమని వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ రామస్వామిరెడ్డి, మండల నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి కళ్లుగిల్లే అక్రమ కేసులో అరెస్టు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా చిన్నాభిన్నం అయ్యాయని నారా లోకేష్ నేతృత్వంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. దొంగ కేసులు ఎన్ని బనాయించిన పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి భయపడే వ్యక్తి కాదని, అనునిత్యం ప్రజాసేవలో ఉండే నాయకుడని పేర్కొన్నారు. అరెస్టులకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు భయపడరని మరింత కష్టపడి కూటమి ఆగడాలు, అకృత్యాలు, నయవంచనలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ఎండగడతామని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర బూత్ కమిటీల కార్యదర్శి రెహమాన్‌ఖాన్, జెడ్పీటీసీ ఇస్మాయిల్, గిరిజన విభాగం అధ్యక్షుడు చంద్రానాయక్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి నాగేంద్ర నాయక్ చౌహాన్, బెరిపల్లి రఫీక్, లగిశెట్టి శంకర, శేఖర్‌రెడ్డి, అబ్దుల్లా పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబంపై చంద్రబాబుకు రాజకీయ కక్ష

ఒంటిమిట్ట : పెద్దిరెడ్డి కుటుంబంపై సీఎం చంద్రబాబు నాయుడు రాజకీయ కక్షసాధింపులో భాగంగానే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై అక్రమ కేసు బనాయించారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొత్త మాధవరంలోని ఆయన నివాసంలో నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించారు. రాజంపేట ఎంపీపై లిక్కర్ కేసు పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని విమర్శించారు. మిథున్‌రెడ్డిని అరెస్టు చేసి కూటమి నేతలు రాక్షస ఆనందం పొందుతున్నారని, ఆ ఆనందం ఎక్కువ రోజులు ఉండదనేది గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఏ హామీలతో అయితే ప్రజలను ఓట్లు అభ్యర్థించారో వాటిని అమలు చేయకుండా వైఎస్సార్‌సీపీ నేతల వేధింపులకు ప్రాధాన్యతను ఇవ్వడాన్ని ఖండించారు. కూటమి ప్రభుత్వం ఎదుర్కొంటున్న వ్యతిరేకత నానాటికి పెరిగిపోతోందని రాబోయే రోజుల్లో కూటమి పైకి లేవలేని స్థితికి చేరుకోవడం తథ్యమని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు టక్కోలు శివారెడ్డి, రాజంపేట నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షులు కూండ్ల ఓబుల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల పంచాయతీరాజ్ అధ్యక్షులు మేరువ శివ నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబువి కక్షపూరిత రాజకీయాలు

సిద్దవటం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చంద్రబాబు నాయుడు వైఎస్ఆర్‌సీపీ నాయకులపై కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని వైఎస్ఆర్‌సీపీ సిద్దవటం మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి, వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దవటం మండలంలోని టక్కోలు గ్రామంలో ఆదివారం వారు మాట్లాడుతూ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్‌లు కక్షగట్టి అక్రమ మద్యం కేసులు బనాయించి అరెస్టు చేశారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని లేకండా చేయడం అనేది తండ్రి, కొడుకుల వల్ల కాదనేది తెలుసుకోవాలన్నారు. అక్రమ కేసులకు వైఎస్ఆర్‌సీపీ భయపడదనేది గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ బీసీ సెల్ మండల కన్వీనర్ ఎల్లయ్య యాదవ్, పార్టీ నాయకులు భక్తుడు, అయ్యవారురెడ్డి, కార్యకర్తలు అరుణ్ పాల్గొన్నారు.


సిద్దవటం: మాట్లాడుతున్న నీలకంఠారెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి

అరెస్టులతో కూటమి పైశాచిక ఆనందం

నందలూరు : రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్ఆర్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ ఇచ్చినటువంటి పథకాలపై దృష్టి పెట్టకుండా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనుచరులపై దృష్టి పెట్టి వేధిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ఇందులో బాగంగానే రాజంపేట పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై అక్రమ మద్యం కేసులో ఆధారాలు లేకుండా కక్షపూరితంగా ఇరికించారని పేర్కొన్నారు. ఎంపీ మిథున్‌రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గొబ్బిళ్ల త్రినాథ్, గీతాల నరసింహారెడ్డి, పల్లె మాధవి, అరిగెల సౌమిత్రి, అనుదీప్, గుండు మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌యాదవ్, ఇబ్బు, గుణయాదవ్, పెనుబాల నాగసుబ్బయ్య, కాకి చంద్ర, మహబూబ్‌బాషా, మోడపోతుల సుధాకర్, ఎముక దుర్గయ్య, మహిళా నాయకులు లక్ష్మీదేవి, పాదిలి దేవి తదితరులు పాల్గొన్నారు.


సుండుపల్లె: మాట్లాడుతున్న మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు